WWW.TELUGUJYOTHIDAILY.COM
www.epapertelugujyothidaily.com

PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెలుబడుతున్న తెలుగు దినపత్రికలో పనిచేయుటకు జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇన్చార్జీలు మండలాల వారీగా విలేకరులు కావలెను అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి...?

97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 23 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | సోమవారం 8 జూన్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM


## పేదలకు అన్యాయం జరగనివ్వం



- మూసీ కాలుష్యాన్ని వదిలిపెట్టం
- గంగా, యమునా తరహాలోనే మూసీ ప్రక్షాళన
- మెట్రోకు ఎందుకు అనుమతులు రావట్లేదో కిషన్‌రెడ్డి చెప్పాలి
- ఉప్పల్ భగాయత్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన రేవంత్ రెడ్డి
- మెట్రో విస్తరణను కేంద్రమంత్రే అడ్డుకుంటున్నారని ఆరోపించిన సీఎం
- మంచి పనుల విషయంలో రాజకీయాలు చేయొద్దు
- గ్లోబల్ సిటీ వైపు గ్రేటర్ అడుగులు..

హైదరాబాద్

మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటారో చూస్తానని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 'మా మోదీ నదులను ప్రక్షాళన చేశార'ని బీజేపీ నేతలు గొప్పగా చెప్పుకొంటున్నారని, మూసీ ప్రక్షాళనను మాత్రం వ్యతిరేకిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఉప్పల్ భగాయత్‌లో పర్యటించిన సీఎం రేవంత్?రెడ్డి ఎంఎంసీతో పాటు పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై పలు విమర్శలు గుప్పించారు. కేంద్రమంత్రిగా ఉన్న నేత మెట్రో విస్తరణను దిల్లీలో అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో సగం వడ్లు మాత్రమే కొంటామని కేంద్రం చెబుతోందని రేవంత్ రెడ్డి తెలిపారు. అన్ని రాష్ట్రాల్లో మొత్తం ధాన్యం కొని, తెలంగాణలో మాత్రం సగం కొంటున్నారని ఆక్షేపించారు. రాష్ట్రంలో మొత్తం ధాన్యం ఎందుకు కొనరో చూస్తామన్నారు. కిషన్‌రెడ్డి - మిగతా3లో



## ప్రపంచంలో భారతీయులకే అతితక్కువ ధరకే వంటగ్యాస్

- వంటగ్యాస్ ధరను పెంచడాన్ని సమర్థించుకున్న కేంద్రం
- అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారత్‌లో చౌకగా లభిస్తుందన్న కేంద్రం
- పశ్చిమాసియా సంక్షోభం వల్ల పెరిగిన ఖర్చుల దృష్ట్యా పెంచినట్లు వెల్లడి

## హిట్లర్‌ను చూసి హైడ్రా పెట్టానంటావా

- సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు ధ్వజం
- పేదలను ఊచకోత కోసిన హిట్లర్ లాగే.. రేవంత్‌రెడ్డి ఉన్నారు
- హిట్లర్‌కు పట్టిన గతే ఆయనకూ పడుతుంది
- రేవంత్‌రెడ్డి పాపాలకు కాంగ్రెస్ మూల్యం చెల్లించుకుంటుంది
- తెలంగాణ ప్రజలకు ఒరిజినల్ కాంగ్రెస్ నేతలు క్షమాపణ చెబుతూనే ఉండాలి



పెద్దపల్లి

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిట్లర్‌ను చూసి హైడ్రా పెట్టానని అంటావా... కళ్లు నెత్తికి ఎక్కాయా.. అని ధ్వజమెత్తారు. ఆదివారం పెద్దపల్లి జిల్లాలో హరీశ్‌రావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు - మిగతా3లో



## 23 పార్టీలతో ఇండి కూటమి సమావేశం

- ఎన్నికల తర్వాత తొలిసారి!
- 'ఇండియా జన్ బంధన్' పేరుతో ఢిల్లీలో సమావేశం
- సోమవారం జరిగే కీలక భేటీకి సిద్ధమవుతున్న ఇండి కూటమి
- హాజరు కానున్న 23 రాజకీయ పార్టీలు
- వివరాలు వెల్లడించిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్



## రక్షణ, భద్రత, వాణిజ్యంపై ఇండోనేసియాతో విస్తృత చర్చలు

- ఢిల్లీ వేదికగా ఎనిమిదో భారత్–ఇండోనేసియా జాయింట్ కమిషన్ సమావేశం
- భారత్‌కు వచ్చిన ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనో- జైశంకర్‌తో పోటీ
- ఈ మీటింగ్ మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నా : సుగియోనో

## నువ్వు ఎంత రెచ్చగొట్టిన నేను తొందరపడను

- సీఎంకి కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్
- తాను రేవంత్‌రెడ్డిలాగా పది పార్టీలు మారలేదు
- తన పుట్టుక, చావు రెండు బీజేపీలోనే ఉంటాయి
- తానెంటో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసు
- రేవంత్.. ఆ మొనగాడు ఇంకా పుట్టలేదు: కిషన్‌రెడ్డి



హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అంశం మీద ఎక్కడ చర్చ పెడదామో చెప్పాలని సవాల్ విసిరారు. ఆయన తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడరని హెచ్చరించారు. పొలిమేరకు రాకుండా తనను అపేటోడు ఇంకా తెలంగాణలో పుట్టలేదని చెప్పుకొచ్చారు. ఆదివారం హైదరాబాద్ బీజేపీ ప్రధాన కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తాను రేవంత్‌రెడ్డిలాగా పది పార్టీలు మారలేదని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తన పుట్టుక, చావు రెండు బీజేపీలోనే ఉంటాయని తెలిపారు. తానెంటో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసునని - మిగతా3లో



## ఎల్‌పీజీ ధరల పెంపుపై అప్పట్లో రచ్చ చేశారు

- ఇప్పుడెందుకు రోడ్లపైకి రారు?'
- బీజేపీ నేతలపై కాంగ్రెస్ ఫైర్
- యూపీఏ ప్రభుత్వ హయాంలో ఎల్‌పీజీ ధరల పెంపుపై రచ్చ చేసిన బీజేపీ నేతలు
- మరి ఇప్పుడు సిలిండర్లతో రోడ్లపైకి ఎందుకు రావడం లేదని నిలదీసిన కాంగ్రెస్



## దేవుడి శాఖలో బదిలీ.. గోడకు కొట్టిన బంతి!

### పైరవీ చేస్తే చాలు మళ్లీ పాతగుడిలోనే పోస్టు

- అపహాస్యమవుతున్న ప్రభుత్వ సాధారణ బదిలీ తంతు
- వాటిని సరిదిద్దకుండానే కొత్త బదిలీ కసరత్తు మొదలు
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఇతర ఉద్యోగులు

హైదరాబాద్

ఆ అధికారులు యాదగిరిగుట్ట దేవాలయంలో పనిచేస్తున్నారు... సాధారణ బదిలీల్లో భాగంగా వారు వేరే ఆలయాలకు బదిలీ అయ్యారు... కానీ, రెండుమూడు నెలల్లోనే తిరిగి యాదగిరిగుట్ట ఆలయానికి వచ్చేశారు. డిప్యూటేషన్ అనో, పరిపాలనపరమైన సర్దుబాటు అనో వారిని తిరిగి మార్చారు. ఇది ఒక్క యాదగిరిగుట్ట ఆలయానికే పరిమితం కాలేదు. ఇది జరిగి ఏడాదికిపైగా గడుస్తోంది. ఇప్పుడు మళ్లీ సాధారణ బదిలీలకు ప్రభుత్వం అనుమతించటంతో, రాష్ట్రంలోని ఆరు ప్రధాన దేవాలయాల్లో మళ్లీ బదిలీల కసరత్తు మొదలైంది. కానీ, గతేడాది జరిగిన బదిలీల్లో పైరవీలు చేసుకుని పాత దేవాలయాలకే వచ్చిన వారిని కదిలించకుండా ఇప్పుడు కొత్త బదిలీలకు కసరత్తు చేస్తుండటం వివాదాస్పదమవుతోంది. దేవాదాయ శాఖ వ్యవహారాలపై ప్రభుత్వానికి పట్టులేకపోవటంతో స్థానిక నేతలు, కొందరు అధికారులు చెప్పిందే వేదంగా మారింది. ప్రభుత్వ శాఖల్లో నెలరోజులపాటు సాగిన సాధారణ బదిలీల ప్రక్రియ ముగియటంతో ప్రభుత్వం వారం క్రితం బదిలీలపై నిషేధం విధించింది. కానీ, సరస్వతీ నది అంత్య పుష్కరాల నేపథ్యంలో దేవాదాయ శాఖలో బదిలీలు జరగలేదు. ఇప్పుడు పుష్కరాలు ముగియటంతో సాధారణ బదిలీలు - మిగతా3లో



## ప్రపంచ పర్యాటక కేంద్రంగా యాదగిరిగుట్ట!

యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రాన్ని ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక–పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి

# యుద్ధాలు వద్దు, పర్యావరణంతోనే శాంతి...




**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:** జూన్ 22 వతేదీన ఇస్కఫ్ 85 వ వార్షికోత్సవం జయప్రదం చేయండి! ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపలనర్సింహులు పిలుపు.మానవ మనుగడ కాపాడుకోవాలంటే యుద్ధాలు కాదని పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేడు ప్రపంచం పై ఉందని ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల నరసింహులు అన్నారు. ఆదివారం శ్రీకాకుళం ఎన్ఆర్ దాసరి క్రాంతి భవన్లో శ్రీకాకుళం జిల్లాఇస్కఫ్ సమావేశం బి వి ఎస్ రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధాలకు వ్యతిరేకంగా వివిధ దేశాల మధ్య సాంస్కృతిక, స్నేహ సంబంధాలు పెంపొందించుకోవడంతోపాటు శాంతిని కాపాడుకోవడానికి 1941 జూన్ 22వ తేదీన ఏర్పడిన ఇస్కఫ్ 85 సంవత్సరా లు పూర్తి చేసుకుంటాను సందర్భంగా దేశవ్యాప్తంగా 85 వ్యవస్థాపక దినం నిర్వహిస్తున్నారని మన రాష్ట్రంలో అన్ని జిల్లా పట్టణ కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.మనం ప్రస్తుతం ఎక్కడ ఉన్నాం? భవిష్యత్తులో ఎటు వెళ్లాలి? అనే విషయాలపై ఆలోచించాల్సిన అవసరం ఉంది. నేడు పర్యావరణం తీవ్రంగా దెబ్బతిని ఎండల తీవ్రతో వేడి పెరగడం వలన ' బోర్‌లో నీళ్లు అడుగంటి నీటి ఎద్దడికి, ఈ పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు ప్రధాన కారణం వాతావరణ మార్పులే ఎలాంటి సందేహం లేదు. నగరాల్లో కాంక్రీటు నిర్మాణాలు పెరుగుతున్న వాహనాలు, ఎయిర్ కండిషనర్ల వల్ల అదనపు వేడి విడుదల అవుతోంది. ఇళ్ల నిర్మాణంలో వేడిని అడ్డుకునే సాంకేతికత, గాలి ప్రసరణ, నీడ కల్పించే ఏర్పాట్లు లేకుండా భవనాలు కడుతున్నారు. మరోవైపు చెట్లు, చెరువులు, కుంటలు వంటి సహజ శీతలీకరణ వనరులు నిర్మాణాల పేరుతో కనుమరు గవుతున్నా యిఅన్నారు. దీంతో ఎండలు ప్రాణాంతకంగా మారు తున్నాయిఅని అన్నారు. ఇస్కఫ్ సీనియర్ నాయుకులు నల్లి ధర్మారావు మాట్టాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రతి ఏడాది ఒక ప్రశ్నను మన ముందుంచుతుంది. అభివృద్ధి పేరిట మనం సాధిస్తున్నది ఏమిటి? కోల్పోతున్నది ఏమిటి అన్న ప్రశ్న అది. ఈ ఏడాది ఆ ప్రశ్న మరింత గట్టిగా వినిపిస్తోంది. ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు కొత్త రికార్డులు నమోదు చేస్తున్నాయి. భారతదేశంలోని అనేక నగరాలు భరించలేని ఎండలతో అల్లాడుతున్నాయి. ఒకప్పుడు అప్పుడప్పుడు ఎదురయ్యే వడగాల్పులు ఇప్పుడు సాధారణమైపోతున్నాయి అని అయన అన్నారు. ఈ పరిస్థితికి కారణం కేవలం వాతావరణ మార్పులు మాత్రమే కావు. మన అభివృద్ధి నమూనా కూడా అంతే బాధ్యత వహిస్తోంది. నగరాలు కాంక్రీటు అడవులుగా మారుతున్నాయి. చెట్లు కనుమరుగవుతున్నాయి. చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురవుతున్నాయి. వాహనాలు, పరిశ్రమలు, ఎయిర్ కండిషనర్లు విడుదల చేస్తున్న వేడి నగరాలను మరింత ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఫలితంగా వేసవి కాలం ఇప్పుడు ఒక ప్రకృతి విపత్తుగా మారుతోందిధర్మారావుఅన్నారు. జిల్లా అధ్యక్షుడు బుడిమురి శ్రీరామమూర్తి మాట్లాడుతూ నిజానికి పర్యావరణాన్ని నాశనం చేసే అభివృద్ధి అసలు అభివృద్ధే కాదు. అది భవిష్యత్తు తరాల జీవితాలపై అప్పు మోపడం మాత్రమే.ఆర్థికాభివృద్ధి కోసం ప్రపంచం శిలాజ ఇంధనాలపై ఆధారపడింది. బొగ్గు, చమురు, సహజ వాయువు వినియోగం పరిశ్రమలకు, రవాణాకు, విద్యుత్ ఉత్పత్తికి బలాన్నిచ్చింది. కానీ అదే సమయంలో కార్బన్ ఉద్గారాలను పెంచి భూమి ఉష్ణోగ్రతలను ప్రమాదకర స్థాయికి చేర్చింది అని అయన అన్నారు. బివియస్ రాజు మాట్లాడుతూనేడు వరదలు, కరువులు, తుఫానులు, అసాధారణ వర్షాలు, వడగాల్పులు అన్నీ ఈ అభివృద్ధి నమూనా ఫలితాలే.అయితే పరిష్కారం అభివృద్ధిని నిలిపివేయడం కాదు. అభివృద్ధి దిశను మార్చడం. పరిశుభ్రమైన గాలి, స్వచ్ఛమైన నీరు, ఆరోగ్యకరమైన జీవనం కూడా అభివృద్ధిలో భాగమేనని గుర్తించడం మంచిదానిఅన్నారు. ఇస్కఫ్ జిల్లా గౌరవ సలహాదారు ఇందిరప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం వంటి దేశాలకు ఈ సవాలు మరింత క్లిష్టమైనది. ఎందుకంటే ఇక్కడ పర్యావరణ సమస్యలు సామాజిక అసమానతలతో ముడిపడి ఉన్నాయి. అందుకే పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం సాంకేతిక పరిజ్ఞానం లేదా ప్రభుత్వ విధానాల అంశం మాత్రమే కాదు. అది సామాజిక న్యాయం అంశం కూడా. అన్ని వర్గల ప్రజలుఅభివృద్ధి ఫలాల్లో భాగస్వాములు కాకపోతే సుస్థిర అభివృద్ధి సాధ్యం కాదు అన్నారు. ఉపాధ్యాక్షుడు సీపాన రామారావు మాట్లాడుతూసహజ వనరుల వినియోగం. ఖనిజాలు, అడవులు, నీటి వనరులు, సముద్ర సంపదలు దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది. అయితే వాటి వల్ల కలిగే లాభాలు స్థానిక ప్రజలకు చేరడం లేదు. వారి భూములు, అడవులు, నీటి వనరులు కోల్పోతున్నప్పటికీ అభివృద్ధి ఫలాలు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నాయి. ఈ అసమానత కొనసాగితే పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలు ఎప్పటికీ నెరవేరవు. పర్యావరణ పరిరక్షణకు బలమైన ప్రజాస్వామ్య సంస్థలు కూడా అవసరం. శాస్త్రీయ ఆధారాలతో నిర్ణయాలు తీసుకునే వ్యవస్థలు, ప్రజల అభిప్రాయాలకు విలువ ఇచ్చే విధానాలు, పారదర్శక పాలన లేకుండా పర్యావరణ న్యాయం సాధ్యం కాదు. దురదృష్టవశాత్తు ప్రపంచవ్యాప్తంగా ఈ సంస్థలు బలహీనపడుతున్నాయి. దీని ప్రభావం ప్రకృతి వనరుల నిర్వహణపై స్పష్టంగా కనిపిస్తోంది అయన అన్నారు. చిక్కాల గోవిందరావు మాట్లాధుతూ నేడు వ్యవసాయం నుంచి నీటి భద్రత వరకు, ఉపాధి నుంచి ప్రజారోగ్యం వరకు ప్రతి రంగం వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఎదుర్కొంటోంది. రైతు పంటను కాపాడాలంటే వాతావరణాన్ని కాపాడాలి. తాగునీటిని భద్రపరచాలంటే నదులు, అడవులను పరిరక్షించాలి. పేదరికాన్ని తగ్గించాలంటే ప్రకృతి వనరులను సమర్థంగా వినియోగించాలి. ప్రపంచ పర్యావరణ దినోత్సవం మనకు ఇదే సందేశాన్ని ఇస్తోంది. పర్యావరణ పరిరక్షణ అనేది అభివృద్ధికి అడ్డంకి కాదు. సుస్థిరమైన, సమానమైన, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే అభివృద్ధికి అది పునాది. పేదలకు, రైతులకు, కార్మికులకు, ఆదివాసీలకు ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి నమూనానే నిజమైన పర్యావరణవాదం అయనఅనిఅన్నారు. ఈసమావేశంలో పలువురు ఇస్కఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించిన డాక్టర్ వాసి రెడ్డి






**నిజాంపేట్ గ్రామ దండోరా ప్రతినిధి జూన్ 7** నిజాంపేట సర్కిల్ నిజాంపేట్ లో డాక్టర్ వాసిరెడ్డి మెడికేర్ క్లినిక్ 11వ వార్షికోత్సవ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి ఉచితంగా మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరం నిర్వహించారు. మెడికల్ క్యాంపులో నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ పాల్గొన్నారు. మెడికల్ క్యాంపులో ఉచితంగా షుగర్, బిపి, గుండె కి సంబంధించిన ఈసీజీ ,టు డి పరీక్షలను ఉత్తంగా నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో చూపించిన వారికి కొన్ని మందులు ఉచితంగాను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి మాట్లాడుతూ నిజాంపేట గ్రామంలో మెడికేర్ క్లినిక్ హాస్పిటల్ స్థాపించి 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఈ యొక్క కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారని టెస్టులు చేయించుకున్న వారికి తగు ఆరోగ్య సూచనలను చేసి సంబంధిత మందులను అందజేశామని తెలిపారు. మేము గతంలో డాక్టర్ వాసిరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఎన్నో కాలనీలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఉచిత మందులను అందజేశామని తెలిపారు. రాబోవు కాలంలో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆరోగ్య సలహాలు ,సూచనలు అందజేస్తామని తెలిపారు. రంగరాయ ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ వాసిరెడ్డికి 11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ డాక్టర్ వాసిరెడ్డి ప్రజలకు ఎన్నో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మందులను ఉచితంగా అందజేశారు వారు ఒక వైద్య పరంగానే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలను కూడా వారు నిర్వహించారని వారు భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉంటూ ప్రజలకు మరింత సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మధు ప్రజలు పాల్గొన్నారు.

# నల్లగండ్ల మల్లన్న జాతరలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్



**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జూన్ 7:** నల్లగండ్ల గ్రామంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ మల్లన్న జాతర మరియు కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, శ్రీ జగదీశ్వర్ గౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. భక్తు లందరికీ మల్లన్న స్వామి వారి ఆశీస్సులు లభించాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. జాతర మహోత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులను అభినందించారు.

# సంగారెడ్డి జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన.

బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ్రాట్ గోవర్ధన్.



**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 7 సంగారెడ్డి తెలుగు జ్యోతి స్టాఫ్ రిపోర్టర్.** సామ్రాట్ గోవర్ధన్ బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర ఉపాధ్యక్షులు .సంగారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ను కలసి సత్కరించారు. సంగారెడ్డి జిల్లాలో తమరి చొరవతో అన్ని గ్రామాలలో మండలాల్లో, పట్టణాలలో, కులమత బేధాలు లేకుండా జీవించడానికి సానుకూలమైన వాతావ రణం ఏర్పడడానికి పోలీస్ డిపా ర్ట్మెంట్ వారి పాత్ర చాలా కీలకమైంది కాబ ట్టి. జిల్లా ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి బేధాభిప్రాయాలు రాకుండా ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్నా రాణి తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో, మరి పండుగల వేళల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు సామ్రాట్ గోవర్ధన్. జిల్లా ఎస్పీ స్పందిస్తూ కచ్చితంగా శాంతి భద్రతలు కాపాడడంలో విఫలం కాకుండా పకడిబందీ ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. మా డిపార్ట్మెంట్ తరఫున అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న గ్రామాల్లో, పట్టణాల్లో ఈ అంశంపై అవగాహన కార్యక్రమాలు, అవగాహన సదస్సులు చేపడతామని సానుకూలంగా స్పందించడం జరిగింది అన్నారు. ఈ విధంగా సమాజం పట్ల మంచి ఉద్దేశంతో సానుకూలంగా స్పందించిన ఎస్పీకి తెలంగాణ సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవర్ధన్ కృతజ్ఞతలు తెలియజేసి, ఘనంగా సన్మానించినారు.

# కల్కి భగవాన్ కల్యాణోత్సవంలో పాల్గొన్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.





**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 7 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.** సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో పి.ఎస్.ఆర్ గార్డెన్ లో కల్కి భగవాన్ భక్త బృందం ఆధ్వర్యంలో కల్కి భగవాన్ మూర్తులకు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కల్కి భగవాన్ దంపతుల విగ్రహమూర్తులకు పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా సంగా రెడ్డి మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి మాటా డుతూ కల్కి భగవాన్ కృపా, కటాక్షాలు, ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా కళ్యాణం నిర్వహిస్తున్న కల్కి భగవాన్ భక్త బృందాన్ని ఆయన అభినందించారు. కల్కి భగవాన్ ఆలయం కోసం స్థలాన్ని సేకరించామని, ఆలయ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కల్కి భక్త బృందానికి జగ్గారెడ్డి నా వంతు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, కల్కి భగవాన్ భక్త బృంద సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ కౌన్సిలర్.

బెతెస్థ గాస్పల్ చర్చ్ ఆధ్వర్యంలో.



**తెలుగు జ్యోతి నాగారం,జూన్ 7** వేసవికాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.నాగారం డివిజన్ పరిధిలోని వెస్ట్ గాంధీనగర్ బేతెస్థ గాస్పుల్ చర్చ్ సంఘ కాపరి పాస్టర్ విశాల్ ఓబద్య ఆధ్వర్యంలో రాంపల్లి చౌరస్తాలో చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై సుమారు వెయ్యి త్రాగునీరు బాటిల్స్,వెయ్యి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి పాస్టర్ విశాల్ ఓబద్య,సంఘ పెద్దలు యవనస్తులు, కాలనీ అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ గుప్తా, వంటెరూ మధుసూదన్ రెడ్డి, ఎండి కాసీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పోలీసు సేవా అవార్డు గ్రహీత టి. నరసింహ రాజు జన్మదిన వేడుకలు ఘనంగా



**తెలుగుజ్యోతి, కూకట్పల్లి జూన్ 7:** బాలానగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ పోలీసు సేవా అవార్డు గ్రహీత శ్రీ టి. నరసింహ రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రజలకు అండగా నిలుస్తూ, చట్ట పరిరక్షణలో నిబద్ధత, నిజాయితీ, సేవాభావంతో విశిష్ట గుర్తింపు పొందిన ఆయనకు పలువురు ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, స్థానికులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, వాటి పరిష్కారానికి వెంటనే స్పందించే అధికారిగా నరసింహ రాజు మంచి పేరు సంపాదించుకున్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, నేర నియంత్రణలో చొరవ, ప్రజల పట్ల మానవీయ దృక్పథంతో ఆయన పోలీసు శాఖలో ఆదర్శ అధికారిగా నిలిచారు. పోలీసు సేవను కేవలం ఉద్యోగంగా కాకుండా ప్రజల రక్షణ కోసం అంకితభావంతో చేయాల్సిన బాధ్యతగా భావిస్తూ ఆయన విధులు నిర్వహిస్తున్నారు. క్లిష్ట పరిస్థితుల్లో సమర్థవంతంగా వ్యవహరించడం, బాధితులకు ధైర్యం చెప్పడం, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండడం వల్ల ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి కాలంనిఘా రిపోర్టర్ ఆర్‌కే రాజు పటేల్, హైదరాబాద్ సిటీ బ్యూరో వి. విష్ణుమూర్తి, శుభోదయం న్యూస్ కుత్బుల్లాపూర్ రిపోర్టర్ ఎం. పీటర్‌లు శ్రీ టి. నరసింహ రాజుకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నరసింహ రాజు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని, పోలీసు శాఖలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో మరింత గుర్తింపు పొందాలని వారు ఆకాంక్షించారు. ఆయన సేవాస్ఫూర్తి, నిజాయితీ, మానవీయ విలువలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. "ప్రజాసేవే పరమావధిగా, నిజాయితీయే ఆయుధంగా, మానవత్వమే మార్గంగా ముందుకు సాగుతున్న టి. నరసింహ రాజు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు."

# శంకర్ పల్లి లో ఘనంగా జెడ్పీహెచ్‌ఎస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం





**శంకర్ పల్లి జూన్ 7:** శంకర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల (1995-96 ఎస్ ఎస్ సీ బ్యాచ్) ఆత్మీయ సమ్మేళన సమావేశం ఆదివారం నాడు స్థానిక జులకంటి కిష్టారెడ్డి గార్డెన్ లో అత్యంత వైభవంగా జరిగింది. దశాబ్దాల కాలం తర్వాత సహాధ్యాయులంతా ఒకే వేదికపైకి చేరడంతో ఫంక్షన్ హాల్‌లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో, వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని, తమ చిన్ననాటి ముచ్చట్లను, పాఠశాల పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విభిన్న రంగాలలో ఉన్నత స్థానాల్లో రాణిస్తున్న తమ తోటి మిత్రులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించుకున్నారు.

**దేశ సేవకులకు ఘన సన్మానం:**

దేశ రక్షణలో భాగస్వాములై ఆర్మీలో విశేష సేవలందించిన పూర్వ విద్యార్థులను ఈ సమావేశంలో సహచర మిత్రులు ఘనంగా సన్మానించారు. బుల్కాపూర్ గ్రామానికి చెందిన పుష్పాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి గూడ గ్రామానికి చెందిన సత్యనారాయణ ఆర్మీ జవాన్లుగా దేశానికి వారు చేసిన సేవలను కొనియాడుతూ, వారిని శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అదేవిదంగా విద్య,పోలీస్, ప్రభుత్వ, న్యాయ, జర్నలిజం, వ్యవసాయం, రియల్ ఎస్టేట్, సినీ రంగాల్లో స్థిర పడ్డ వారి సేవలను సమావేశంలో కొనియాడారు.

**వచ్చే నెల 5న గురుపూజోత్సవం -- ఆత్మీయ సమ్మేళనం:**

ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా మాట్లాడుతూ రాబోయే వచ్చే నెల (జూలై) 5వ తేదీన తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను (ఉపాధ్యాయులను) ఘనంగా సన్మానించేందుకు భారీ ఎత్తున 'గురుపూజోత్సవ ఆత్మీయ సమ్మేళనం' నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఆ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులంతా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ కోసం సలీమ్ పాషా పలు కమిటీలను ప్రకటించారు. ముఖ్య కార్యక్రమ నిర్వహణ కమిటీలో శ్రీనివాస్ గౌడ్, రాంచందర్ గౌడ్, సంతోష్ గుప్తా, హమీద్ బేగ్, కాశీనాథ్,మధు,వినోద్ కుమార్,కే గోపాల్, ఫుడ్ కమిటీ లో నిసార్,పుష్పాల్ రెడ్డి,స్టేజి, అలంకరణ కమిటీలో బాలు మహేందర్, మధు,మల్లేష్, కాశినాథ్, ఉపాధ్యాయుల ఆహ్వాన కమిటీ లో శ్రీధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, మాణిక్యం, సుధాకర్,చలపతి, సహచరుల ఆహ్వాన సంఘం కమిటీ లో హమీద్ బేగ్, భూపాల్, ఏక్బాల్, ప్రకాష్,రమేష్, వెంకటేష్,ఆర్థిక కమిటీ లో వినోద్ కుమార్, సంతోష్ గుప్తా, సుమంత్, నరేందర్ రెడ్డి, లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో 1995-96 ఎస్ ఎస్ సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు మృతి చెందిన పలువురికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# L.b నగర్లో బింగో సర్కస్ సందడి: రోజూ 3 ఆటలు"






**తెలుగు జ్యోతి 07:"** నగరంలో సందడి చేస్తున్న బింగో సర్కస్ విన్యాసాలు స్థానిక గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బింగో సర్కస్ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోంది. అంతర్జాతీయ స్థాయి కళాకారులతో నిర్వహిస్తున్న ఈ సర్కస్‌లో గాలిలో విన్యాసాలు, రింగ్ ఆఫ్ ఫైర్, డెత్ వెల్ బైక్ రైడింగ్, జోకర్ల కామెడీ షోలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. బింగో సర్కస్ నిర్వాహకులు మాట్లాడుతూ, "చిన్నారుల నుండి పెద్దల వరకు అందరికీ నచ్చేలా షో డిజైన్ చేశాం. జంతువులను ఉపయోగించకుండా కేవలం మనుషుల ప్రతిభతోనే సర్కస్ నడుపుతున్నాం" అని తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం గంట,2సాయంత్రం 5 గంటలు, రాత్రి 8గంటలకు మూడు ఆటలు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. టికెట్ ధరలు రూ.150 నుండి ప్రారంభమవుతాయని,

# మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన సదాశివపేట నాయకులు.



**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 7 తెలుగు జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.** హైదరాబాదులో మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ను సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ తో కలిసి సదాశిపేటకు చెందిన మైనార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హరీష్ రావు కు శాలువాలు కప్పి సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజా సంక్షేమం కోసం హరీష్ రావు చింతా ప్రభాకర్ అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయం అని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో, చింత సాయినాథ్ బి ఆర్ ఎస్ రాష్ట్ర యువ నాయకులు, ఎండి అక్బర్ హుస్సేన్ మాజీ కో ఆప్షన్ సభ్యులు, మరియు సదాశివపేటకు చెందిన పలువురు మైనార్టీ నాయకులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెర్పోల్ గ్రామంలో హనుమాన్ మందిరం పునర్నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది.



**తెలుగు న్యూస్ 7,జూన్ సంగారెడ్డి తెలుగు జ్యోతి స్టాఫ్ రిపోర్టర్.** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల పరిధి తెర్పోల్ గ్రామంలో ఈరోజు పురాతన హనుమాన్ మందిర పునర్నిర్మాణ పనులు గ్రామ సర్పంచ్ సత్యనారాయణ ముదిరాజ్, మాజీ గ్రామ సర్పంచ్ వడ్ల ప్రభు తో కలిసి పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఆ గ్రామంలో ఇప్పటికే వెంక టేశ్వర స్వామి ఆలయం, చర్చిల నిర్మాణం, ఇతర ఆలయ నిర్మాణాలు చేపట్టి నారు, గ్రామంలో ఆలయ నిర్మాణాలు చేపట్టిన తర్వాత గ్రామ ప్రజలు పూజలు చేసుకోవడానికి అనువుగా ఉంటుందని వారు అంటున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి మొక్కులు పూజలు నిర్వహించుకునేవారు గ్రామంలోనే ఆలయాలు ఉంటే అందరికీ సౌకర్యంగా ఉంటుందని వారు తెలియజేస్తున్నారు. ఆధ్యాత్మికత పెరుగుతుంది, మనశ్శాంతి ఏర్పడుతుందన్నారు,భక్తి, క్రమశిక్షణ ,పెరుగుతుందని వారు మాట్లాడుతూ తెలియజేశారు. ఆలయ నిర్మాణ కార్యక్రమానికి గ్రామ ప్రజలు తమ వంతుగా అందరూ కృషి చేయాలన్నారు. ఎవరి స్థాయికి తగ్గట్టు మీరు మీ వంతుగా సహాయం అందించాలని కోరినారు. కొందరు వస్తువుల రూపకంగా, కొందరు శ్రమ రూపకంగా, ఎవరికి తోచిన సహాయం వారు అందిస్తే ఆలయ నిర్మాణం సులువుగా అవుతుందన్నారు. హనుమాన్ మందిర ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

# మాదిరి తులసి లక్ష్మి దేవేందర్ రాజు ముదిరాజ్ గార్ల వివాహ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు





**తెలుగు జ్యోతి న్యూస్ 7 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.** సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు లో శ్రీమతి మాదిరి తులసి లక్ష్మి దేవేందర్ రాజు ముదిరాజ్ వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈరోజు కేక్ కట్ చేసి పూలమాలలు అందించి, శాలువాలతో సన్మానించి ఘనంగా పెళ్లిరోజు వేడుకలు నిర్వహించారు. ఎం పి ఆర్ యువసేన పటాన్చెరు నియోజకవర్గం సభ్యులు ఈ వేడుకలు నిర్వహిస్తూ, వారు మాట్లాడుతూ మా అన్న వదిన లు అవధులు లేని ప్రేమానురాగాలతో, ఎన్ని సంవత్సరాలు గడిచిన చెదరని మీ అనుబంధం ఇలాగే ఉండాలని కోరుకుంటూ, అన్యోన్యత, ప్రేమ, పరస్పర గౌరవం, కుటుంబ విలువలకు ప్రత్యేకగా నిలిచిన శ్రీమతి దేవేందర్ రాజులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మీ దాంపత్య జీవితం ఇలాగే ఆనందంగా సంతోషంగా ,ఆరోగ్యంగా, ఐశ్వర్యం, విజయాలతో నిండిపోవాలని మరెన్నో సంవత్సరాలు ఆదర్శ దంపతులుగా అందరికీ స్ఫూర్తిగా నిలవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ మరోసారి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ వేడుకల నిర్వహణ కార్యక్రమంలో ,,ఎం పీ ఆర్,,ఫౌండేషన్ సభ్యులు, మరియు బి ఆర్ ఎస్, పటాన్చెరు నియోజకవర్గ యువ నాయకులు ఎం పృథ్వీరాజ్, యువసేన సభ్యులు , బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే వినాశనమే!






**తెలుగుజ్యోతి డెస్క్, జూన్ 7:** ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది –ఇప్పటివరకు వివిధ కారణాలతో మానవ సమాజం ఐదు మహా ఉపద్రవాలు, వాటి నష్టాలు, కష్టాలు చూసింది . రాబోతున్న ఆరవ మహా ఉపద్రవం, దీనికి కార్బన్ డయాక్సైడ్ మూల కారణం. ఇదే జరిగితే దాదాపు బిలియన్ అరుదైన జాతులు అంతరించిపోతాయి.ఇప్పటికే దాదాపు పదివేల రెట్లు కనుమరుగవుతూ వస్తున్నాయి. నాగరికత పేరుతో, ఆధునీకరణ పేరుతో బొగ్గు, గ్యాస్, ఆయిల్ లాంటి అనేక విపరీత కార్బన్ డయాక్సైడ్ కారకాలైనటువంటి వాటిని నిత్య జీవితంలో రాత్రి పగలు పరిశ్రమల పేరుతో, రవాణా పేరుతో వాడుతున్నాం.మనదేశంలో పారిశ్రామిక విప్లవానికి ముందు 218 పి పి యం ( పొల్యూషన్ పర్ మిలియన్ ) ఉండేటువంటి కార్బన్ డయాక్సైడ్, తద్వారా కాలుష్య ప్రభావం నేడు 433 పి పి యం ప్రమాద స్థాయికి చేరుకుంది. గ్లోబల్ వార్మింగ్ లో కారణాలు ఎన్ని ఉన్నా 50% పైగా కార్బన్ డయాక్సైడ్ కీలకంగా ప్రభావితం చూపుతుంది . అందువలన కార్బన్ డయాక్సైడ్ ద్వారా ఎదురయ్యే ముప్పు నుండి బయట పడేందుకు ప్రభుత్వాలు కార్బన్ లాకర్లను సిద్ధం చేయాలి, కార్బన్ ఎనర్జీని ఒక సోర్స్ గా, రీసైకిలింగ్ ఉపయుక్తంతో మార్కెట్ వస్తువుగా తయారు చేసే పరిశోధనలు, వ్యాపారాలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి. గ్రీన్ కవర్, గ్రీన్ పవర్, గ్రీన్ టెక్నాలజీ యుద్ధ ప్రాతిపదికన వాడుకల్లోకి తేవాలి. మానవాళి మనుగడకు 2050 నాటికి ప్రపంచవ్యాప్తంగా జీరో కార్బన్ చేయాలనేది అంతర్జాతీయ సంస్థల నిర్ణయం. రాబోయే రోజుల్లో కార్బన్ క్రెడిట్, కార్బన్ ట్రేడింగ్, కార్బన్ ఫైనాన్స్ లాంటివి రావాలి. పర్యావరణానికి తీవ్ర విఘా తంగా ఉన్నటువంటి కార్బన్ వ్యర్థ పదార్థం కాదు బేకింగ్ సోడా లాంటి సాలిడ్, యూరియా తయారీకి, చల్లదనానికి ఉపయోగించే డ్రై ఐస్ తరహా మార్కెట్ కమర్షియల్ సోర్స్ గా అవసరమైతే సూర్యశక్తిని జోడించి సర్క్యులర్ ఎకానమీలా పునర్ ఉత్పత్తికి నూతన ఆవిష్కరణలు జరగాలి.గ్రీన్ కవర్, గ్రీన్ పవర్, గ్రీన్ టెక్నాలజీ పర్యావరణానికి శ్రీరామరక్ష. "ప్రకృతిని మనం కాపాడడం లేదు.. పకృతే మనల్ని ఇన్నాళ్లు కాపాడు తుంది" అనే నిజం తెలుసుకొనే రోజు ఇ ది.. మొక్కలు నాటడం మంటే మనల్ని మనం రక్షించుకోవడమే పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని మనం ఒక్క మొక్క నాటక పోయినా పర్వాలేదు కానీ ఒక్క ప్లాస్టిక్ కవర్ వాడకుండా, ఒక్క ముద్ద అన్నం వృథా చేయకుండా ఉంటామనేది ప్రామాణికంగా పెట్టుకోవాలి. పర్యావరణాన్ని కాపాడడానికి మనం హీరోలు అవ్వక్కర్లేదు. మన పని మనం నిజాయితీగా, నేలకు హాని చేయకుండా చేస్తే చాలు. ప్రతి ఏడాది జూన్ 5 వస్తే చాలు స్కూలు పిల్లలతో మొక్కలు నాటిస్తాం, ఫోటోలు దిగుతాం, సోషల్ మీడియాలో పెడతాం. మరుసటి రోజుకి ఆ మొక్కకు నీళ్లు పోసే నాధుడు ఉండడు, ఇది కాదు పర్యావరణ దినోత్సవం అంటే. చెట్లు నాటడం మే కాదు.. వాటి ద్వారా , మనల్ని మనం సంరక్షించుకుంటున్నామనే సంకల్పంతో ముందుకెళ్లాలి. ప్రపంచంలో పర్యావరణ పరిరక్షణలో అగ్రస్థానంలో ఉన్న దేశంలో డేన్మార్క్. తర్వాత స్థానంలో యూకే, స్వీడన్ ఫిన్లాండ్, మాల్టా లాంటి దేశాలు ఉన్నాయి. డెన్మార్క్ దేశంలో పునరుత్పాతక ఇందన లక్ష్యంగా పెట్టుకున్నారు. 2030 నాటికి బొగ్గు, చమురు పూర్తిగా బంద్ చేయాలనే లక్ష్యం తో ఆ దేశం లో చర్యలు తీసుకున్నారు.2024 నాటికే 67 శాతం విద్యుత్తు సహజ సిద్ధంగా గాలి మరలు, సోలార్ నుంచే వాడటం మొదలు పెట్టారు. గ్రీన్ టాక్స్ విధానం సైకిలు,ఎలక్ట్రికల్ వాహనాలు వాడితే ప్రభుత్వం ప్రజలకు డబ్బు చెల్లిస్తుంది. ఇక్కడ ఫుడ్ వేస్ట్ చట్టం ఉంది. ఆహారం వృథా చేస్తే నేరంగా పరిగణిస్తారు. 2030 దేశంలో వ్యవసాయ భూమి 25 శాతం ఆర్గానిక్ భూమిగా లక్ష్యం. బలంగా క్లైమే ట్ యాక్ట్ పనిచేస్తుంది. డెన్మార్క్ పర్యావరణం లో మొదటి స్థానంలో ఉండడానికి కారణం ప్రజలు, ప్రభుత్వం, ప్రవేట్ యజమా న్యాలు కలిసి సంయుక్తంగా పర్యావరణకు పరిరక్షణ కు కృషి చేస్తారు. 2025 నాటికీ వివిధ అధ్యయన సంస్థల అంతర్జాతీయ నివేదికల ప్రకారం ప్రపంచంలో 40 శాతం వ్యవసాయ భూమి ఇప్పటికే ఎరువులు, రసాయనాలు, క్రిమిసంహారకాలు వాడటంతో " డెడ్ సాయిల్ "గా అయిపోయింది నివేదికలు చెబుతున్నాయి. రసాయన ఎరువులు పురుగుల మందులు వాడకం వల్ల నేలలో సూక్ష్మజీవులు లేని పరిస్థితి.కొసమెరుపు : అభివృద్ధి అవసరమే, అభివృద్ధికి ఎవరు వ్యతిరేకం కాకూడదు. అభివృద్ధి పేరుతో ఎవరి లక్ష్యాలను నెరవేరుస్తాం అనేది ముఖ్యం. ఉత్తరాంధ్రలో విశాఖ కేంద్రంగా శర వేగంగా వస్తున్న డేటా సెంటర్లు పై గ్రీన్ టెక్నాలజీ ఉపయోగించి మనకు కానీ, మన భావితరాలకు కానీ లాభం, ఉపయుక్తం కాక పోయినా పర్వాలేదు కానీ, పర్యావరణ నష్టాలు, కష్టాలు రాకుండా చూడాలి. రాబోయే తరాల పర్యావరణ ప్రయోజనాలు ఫణంగా పెట్టకూడదు. దీనిపైన జాతీయ, రాష్ట్రం తో పాటు ఆంధ్ర విశ్వవిద్యాలయం నిపుణులతో కమిటీ ఏర్పాటుచేసి క్షేత్రస్థాయిలో ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల ఇపిఐ లెక్కల్లో 2024 నాటికి భారత దేశం 176 స్థానంలో ఉంది. దేశం, రాష్ట్రం ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి, కలుషితం కాకుండా కాపాడుకోవాలి. ఆర్గానిక్ వ్యవసాయం చేసే రైతులకు ఎక్కువ సబ్సిడీ, సరళ తర తక్కువ వడ్డీతో రుణాలు, శిక్షణ ప్రభుత్వం లక్ష్యం కావాలి. మనకున్నటువంటి సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. ఉత్తరాంధ్రకు పర్యావరణమే ప్రాణం ఒకపక్క సహజ సిద్ధమైన తూర్పు కనుమలు, మరోపక్క నదులు, సుదూర సముద్ర తీర ప్రాంతం, అడవులు ఇలా ప్రకృతి తో మమేకమైన ప్రాంతం ఉత్తరాంధ్ర . అయితే ఉత్తరాంధ్రలో పర్యావరణ పరిరక్షణకు పలు చర్యలు చేపట్టాల్సిన అవసరం కనిపిస్తోంది.తీర ప్రాంతం కోతకు గురి కాకుండా "మడ అడవులను" పాయకరావుపేట మొదలు ఇచ్చాపురం వరకు పెంచాలి.దీనికి తోడుగా తీరప్రాంతాల్లో సరుగుడు చెట్టు కూడా యుద్ధ



ప్రాతిపదికన పెంచాలి. దీనికి మత్స్యకార కుటుంబాల ఉపాధిగా మడ అడవులు, సరుగుల చెట్టు పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సహించాలి. మనకు అవసరం లేని, ఎవరికో ఆర్థికంగా ఉపయోగపడేటువంటి బాక్సైట్ లాంటి వివిధ ఖనిజ తవ్వకాలను పూర్తిగా నిషేధించాలి. గాలి కాలుష్యానికి కారకాలవుతున్న వాటిని గుర్తించాలి. ఇప్పటికే ఉత్తరాంధ్రలో విశాఖపట్నం లో డేంజర్ బెల్స్ స్థాయికి చేరింది. తీవ్ర కాలుష్యానికి కారణం అవుతున్న పరిశ్రమలను చిత్తశుద్ధితో నియంత్రించాలి. జీరో లిక్విడ్ డిశ్చార్జ్ నిబంధనలు పాటించి, వివిధ ఫార్మా కంపెనీల ద్వారా కలుషిత నీటి ప్రభావం లేకుండా చేయాలి. వంశధార, నాగావళి, చంపావతి, శారద, గోస్తనీ లాంటి నదులు పుట్టినిల్లు ఉత్తరాంధ్ర. వీటి వద్ద అక్రమ ఇసుక తవ్వకాలకు, తీర ప్రాంతాలు ఆక్రమణలకు గురికాకుండా చూడాలి. గ్రామాల్లో మురుగు శుద్ధి కుంటలు ఏర్పాటు చేసి తామర మొక్కలు పెంచే దిశగా చర్యలు ఉండాలి. వాన నీటిని ఒడిసిపట్టే ఇంకుడు గుంతలు తప్పనిసరి చేయాలి. దీనికి 90 శాతం సబ్సిడీ ప్రకటించాలి. ప్లాస్టిక్ నిషేధం నిబంధనను చిత్తశుద్ధి అమలు చేయాలి. అసలు ప్లాస్టిక్ ఉత్పత్తి చేసే పరిశోధన మీద మార్కెటింగ్ చేసి వ్యాపారం చేసే సంస్థల్ని నిరోధించాలి. నేటి తరాలకు ఒక విద్యార్థి ఒక మొక్క నాటి, పది సంవత్సరాల పాటు ఆ చెట్టు ఆలనా పాలన చూస్తే ఆ విద్యార్థికి పదో తరగతిలో అదనపు మార్కులు ఇస్తామన్న నిబంధన తీసుకురావాలి. ఆర్గానిక్ పండ్లను ఆర్గానిక్ కూరగాయలను ఆర్గానిక్ చిరుధాన్యాలను విస్తృతంగా ప్రోత్సహించాలి. డా. ఎం. ఆర్. ఎన్. వర్మ, సీనియర్ జర్నలిస్ట్, విశాఖపట్నం అధ్యయనం జరగాలి.

# ఎల్ బి నగర్లో బింగో సర్కస్ సందడి రోజూ 3 ఆటలు"






**తెలుగుజ్యోతి ఎల్ బి నగర్ 07:** నగరంలో సందడి చేస్తున్న బింగో సర్కస్ విన్యాసాలు స్థానిక గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బింగో సర్కస్ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోంది. అంతర్జాతీయ స్థాయి కళాకారులతో నిర్వహిస్తున్న ఈ సర్కస్‌లో గాలిలో విన్యాసాలు, రింగ్ ఆఫ్ ఫైర్, డెత్ వెల్ బైక్ రైడింగ్, జోకర్ల కామెడీ షోలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. బింగో సర్కస్ నిర్వాహకులు మాట్లాడుతూ, "చిన్నారుల నుండి పెద్దల వరకు అందరికీ నచ్చేలా షో డిజైన్ చేశాం. జంతువులను ఉపయోగించకుండా కేవలం మనుషుల ప్రతిభతోనే సర్కస్ నడుపుతున్నాం" అని తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం గంట,2సాయంత్రం 5 గంటలు, రాత్రి 8గంటలకు మూడు ఆటలు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. టికెట్ ధరలు రూ.150 నుండి ప్రారంభమవుతాయని,

## కె చక్రపాణి బి ఆర్ ఎస్ సంగారెడ్డి మండల అధ్యక్షులు వారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



**తెలుగు జ్యోతి న్యూస్ 7 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.** సంగారెడ్డి మండలం కలబూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు , బి ఆర్ ఎస్ సంగారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు వారి పుట్టినరోజు సందర్భంగా ఈరోజు సంగారెడ్డి పట్టణంలో జన్మదిన వేడుకలు నిర్వహించి శాలువాలతో సత్కరించి, కేక్ కట్ చేసి పూలమాలతో సత్కరించినారు. సంగారెడ్డి పట్టణ మున్సిపల్, 37 వ వార్డు కౌన్సిలర్ బి జలంధర్, మరియు 36వ వార్డు కౌన్సిలర్ లాడే మల్లేశం యాదవ్ మాట్లాడుతూ, కే చక్రపాణికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ,సిరిసంపదలు, భగవంతుడు కలగజేయాలని కోరుకున్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నెన్నో సంతోషంగా, ఆనందంగా, స్నేహితుల మరియు కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యువ నాయకులు స్నేహితులు పాల్గొన్నారు.

## గూడూరులో ఫ్రెండ్స్ పవర్ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 7** కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో యువత సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ఫ్రెండ్స్ పవర్ యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు. గ్రామ అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలు, యువత సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయాలని నూతన కమిటీ సభ్యులు సంకల్పం వ్యక్తం చేశారు.అసోసియేషన్ అధ్యక్షుడిగా సయ్యద్ అలీమ్, ఉపాధ్యక్షుడిగా శేరి శ్యామ్ రావు, ప్రధాన కార్యదర్శిగా మం గలి వెంకటేష్, కోశాధికారిగా కుమ్మరి బాల్రాజ్ బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సభ్యులుగా బ్యాగరి సత్తయ్య, చందు జగన్, పి. రత్నం, ఎ. సుధాకర్ రెడ్డి, బి. అశోక్, కె. కుమార్ తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చి సేవా కార్యక్రమాలు, క్రీడా పోటీలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శ సంఘంగా ఫ్రెండ్స్ పవర్ యూత్ అసోసియేషన్‌ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా నూతన కమిటీకి అభినందనలు తెలియజేసి విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## 20 ఏళ్ల తర్వాత కలిసిన బాల్య మిత్రులు.. మధుర జ్ఞాపకాల సందడి,



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి** నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005--06 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. రెండు దశాబ్దాల అనంతరం ఒకేచోట కలుసుకున్న బాల్య మిత్రులు ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య గడిపారు.సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు పాఠశాల రోజులలో జరిగిన సరదా సంఘటనలు, స్నేహ బంధాలు, తరగతి గది అనుభవాలు, గురువుల మార్గదర్శకత్వాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్ననాటి స్నేహితులతో మళ్లీ కలుసుకోవడం తమ జీవితంలో ఒక ప్రత్యేకమైన అనుభూతిగా నిలిచిందని పేర్కొన్నారు. కార్యక్రమం ఆటపాటలు, వినోద కార్యక్రమాలు, జ్ఞాపకాల పంచికతో ఉత్సాహభరితంగా సాగింది. పలువురు తమ ప్రస్తుత జీవిత ప్రయాణాలు, ఉద్యోగాలు, సాధించిన విజయాలను స్నేహితులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన ఉపాధ్యాయులు విద్యార్థుల పురోగతిపై హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థి దశలోని అనుభవాలను గుర్తు చేశారు. సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకున్న తమ శిష్యులను చూసి గర్వంగా ఉందని పేర్కొంటూ, అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. పూర్వ విద్యార్థుల ఈ ఆత్మీయ కలయిక పాత జ్ఞాపకాలకు కొత్త ఊపిరి పోసి, స్నేహబంధాల విలువను మరోసారి చాటిచెప్పింది.

# మియాపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి

పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**తెలుగుజ్యోతి, మియాపూర్ జూన్ 7:** మియాపూర్ చౌరస్తా ఫ్లైఓవర్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం సహా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా రేపు (జూన్ 8) సాయంత్రం 5 గంటలకు మియాపూర్‌లో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పి ఏ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సుమారు రూ.2,000 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రికి తన తరఫున, నియోజకవర్గ ప్రజల తరఫున హృదయపూర్వక స్వాగతం పలుకుతూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శంకుస్థాపన చేయనున్న ప్రధాన అభివృద్ధి పనుల్లో రూ.530 కోట్లతో మియాపూర్--ఆల్విన్ చౌరస్తా ఫ్లైఓవర్లు, రూ.308 కోట్లతో లింగంపల్లి =ాదీ ఫ్లైఓవర్, రూ.200 కోట్లతో మియాపూర్‌లో 10 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల, రూ.161 కోట్లతో ఖానామెట్‌లో సి ఏం సి ప్రధాన కార్యాలయం, రూ.14.40 కోట్లతో మాదాపూర్, నానక్‌రామ్‌గూడలో ఉద్యోగ మహిళల వసతి గృహాల నిర్మాణం ఉన్నాయి. ఇప్పటికే రూ.459 కోట్లతో గచ్చిబౌలి ఐఐటీ జంక్షన్ ఫ్లైఓవర్, రూ.220 కోట్లతో కాజాగూడ జంక్షన్ ఫ్లైఓవర్ పనులు కొనసాగుతున్నాయని, అలాగే రూ.100 కోట్లతో కొండాపూర్, చందానగర్ ప్రాంతాల్లో కోర్ అర్బన్ పాఠశాలల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, సమగ్ర అభివృద్ధి, మెరుగైన మౌలిక వసతులు, విద్య, ఆరోగ్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత, పాత్రికేయులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# టిఆర్ఎస్ ధర్నాతో మొద్దు నిద్ర నుండి మేల్కొన్న అధికారులు

బి ఆర్ఎస్ ధర్నా తో స్పందించి చెత్తను తొలగించిన డిప్యూటీ కమిషనర్

ధర్నాలు చేస్తే నే కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులకు పని చేస్తారా

ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాడుతామన్న బిఆర్ఎస్ నాయకులు





**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూన్ 7** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట సర్కిల్ బాచుపల్లి నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ డంపింగ్ యార్డ్ దగ్గర రోడ్డు మీద ఉన్న చెత్తను తొలగించాలని శనివారం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు, పత్రికలలో వచ్చిన కథనాలకు స్పందించి నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ యంత్రాంగం దిగివచ్చి ఆదివారం అక్కడ ఉన్న చెత్తను మొత్తాన్ని జెసిబిలు టిప్పర్ సాయంతో ఎత్తించి శుభ్రం చేయించడం తో బిఆర్ఎస్ నాయకులు డిప్యూటీ కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మొద్దు నిద్రలో ఉన్న అధికారులకు ధర్నాలు చేస్తే గాని సమస్యలు గుర్తుకు రావా అని ప్రశ్నించారు? రాబోవు కాలంలో నిజాంపేట సర్కిల్లో ఉన్న సమస్యలపై బిఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. డిప్యూటీ కమిషనర్ మీరు మీ అధికారులు బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు వెంటనే స్పందించి డంపింగ్ యాడ్ వద్ద డబల్ బెడ్ రూమ్ ల దగ్గర రోడ్డు మీద ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేసినందుకు బి ఆర్ ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది తాత్కాలిక చర్య మాత్రమే మా బి ఆర్ఎస్ పార్టీ డిమాండ్ ఏమిటంటే అక్కడ ఉన్న డంపింగ్ యార్డును పూర్తిగా తరలించేంతవరకు మేము పోరాడుతూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్, నిజాంపేట సర్కిల్బి ఆర్ ఎస్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాంబశివరెడ్డి ,తోటా బిక్షపతి గోపాల్ నాయక్, మహమ్మద్ సలీం డబల్ బెడ్ రూమ్ ప్రజలు పాల్గొన్నారు.

# సిద్దాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డు వద్దు.. ఐటీ కారిడార్ ముద్దు: కొత్తూరు మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ





సిద్ధాపూర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటా-వార్పు..

దంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతం

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 7** కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్, డంపింగ్ యార్డు ఏర్పాటు ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సిద్ధాపూర్ గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో వంటా-వార్పు కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు ప్రతి ఇంటి నుంచి బియ్యం సేకరించి డంపింగ్ యార్డ్ ప్రతిపాదిత స్థలంలో వంటలు చేసి అక్కడే భోజనం చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు ఎమ్మె సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రాణాలను పణంగా పెట్టైనా డంపింగ్ యార్డ్ ఏర్పాటును అడ్డుకుంటామని స్పష్టం చేశారు. “పార్టీలు కాదు.. ప్రజల ప్రాణాలు ముఖ్యం” అని పేర్కొంటూ అన్ని రాజకీయ పార్టీల నేతలు ప్రజల పక్షాన నిలవాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఐటీ పార్క్‌ల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో అసైన్ భూములను టీజీఐఐసీకి అప్పగించిందని, అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే ప్రాంతంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని ప్రయత్నించడం దురదృష్టకరమని విమర్శించారు. ఐటీ పరిశ్రమలు వస్తే వేలాది ఉద్యోగాలు లభిస్తాయని ఆశించిన యువత ప్రస్తుతం డంపింగ్ యార్డ్ ప్రతిపాదనతో ఆందోళన చెందుతోందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్న ఆయన, స్థానికులు, యువత పార్టీలు, వర్గాలకు అతీతంగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. తెలంగాణ ఉద్యమం మాదిరిగానే ఈ పోరాటం కూడా విజయవంతమవుతుందని, డంపింగ్ యార్డు ప్రతిపాదన పూర్తిగా రద్దయ్యే వరకు ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు.ప్రజా ఉద్యమాలకు కాంగ్రెస్ నాయకులు ముందుకు వస్తే తాము కూడా మద్దతు తెలుపుతామని, అయితే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని అధికార పార్టీ నాయకులకు సూచించారు. బీఆర్ఎస్ చేపడుతున్న ఉద్యమాలను పోలీసులు అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ సలహాదారు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, కన్వీనర్లు బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, కొత్తూరు మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్, వడ్డే బాలయ్య, నాయకులు కడల శ్రీశైలం, నరేందర్ రెడ్డి, బాబు రాజు నాయక్, రెడ్యా నాయక్, వడ్డే మల్లేష్, రాజు నాయక్, నాను నాయక్, చందర్ నాయక్, వడ్డే మహేష్, పాండు, జామకాయల కృష్ణయ్య, ఎమ్మె రాఘవేందర్, గూడూరు శ్రీను, ఎమ్మె మల్లేష్, దండు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నంచర్లలో జామ తోట దగ్ధం



**పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో గోలి రాజేందర్ రెడ్డి అనే రైతుకు చెందిన జామ తోట ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దద్దమైంది. గ్రామ సమీపంలోని తన వ్యవసాయ భూమిలో రాజేందర్ రెడ్డి రెండు ఎకరాల్లో జామ తోటను సాగు చేశారు. ఆదివారం ఉదయం తోట పక్కనే వదులుగా ఉన్న తీగలు గాలికి చెట్టుకు తగలడంతో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి జామ తోటకు అంటుకున్నట్టు తెలిపారు. దీంతో రెండు ఎకరాల్లోని జామ తోట పూర్తిగా దగ్ధమైందని బాధిత రైతు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని, ప్రభుత్వం ఆర్థిక సాయం చేసే ఆదుకోవాలని రైతు రాజేందర్ రెడ్డి కోరారు.

## ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం



**ధర్మారం :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామానికి చెందిన మేకల సౌమ్య అనే విద్యార్థిని బాసరలో ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించగా ఆమెను గ్రామ సర్పంచ్ మోతే కనకయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. ధర్మారం మోడల్ స్కూల్ లో 2025- 26 విద్యా సంవత్సరంలో టెన్త్ చదివిన సౌమ్య 600 మార్కుల గాను 562 మార్కులు సాధించింది. సదరు విద్యార్థికి ట్రిపుల్ ఐటీ లో సీటు వచ్చింది. దీంతో ఆదివారం విద్యార్థిని సౌమ్యను ఆ గ్రామంలో సర్పంచ్ మోతె కనకయ్య ఆధ్వర్యంలో స్థానికుడు మోతె వెంకటేష్, వార్డు సభ్యులు తోడేటి సాగర్ శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనకయ్య మాట్లాడుతూ విద్యార్థిని సౌమ్య ప్రాథమిక విద్యాభ్యాసాన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, ఉన్నత విద్యను ధర్మారం మోడల్ స్కూల్లో చదివి టెన్త్ లో 562 మార్కులు సాధించడం హర్షనీయమని అన్నారు. సౌమ్య తండ్రి ఉపాధి కోసం గల్ఫ్ దేశంలో ఉండటం, తల్లి గ్రామంలో కూలీగా పనిచేస్తుందని వారి శ్రమను గుర్తించి రేయింబవళ్ళు కష్టపడి చదివి బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించడం ఆనందదాయకంగా ఉందని ఆయన కొనియాడారు. విద్యార్థిని సౌమ్య స్ఫూర్తితో గ్రామంలోని మిగతా విద్యార్థులు టెన్త్ లో టాప్ మార్కులు సాధించి బాసరలో సీటు సాధించేందుకు ప్రయత్నించాలని సర్పంచ్ కనకయ్య సూచించారు.

## రామగుండం బల్దియాలో సండే సందడి.. ఆసనాలు.. ఆటలతో గడిపిన అధికారులు, ప్రజా ప్రతినిధులు



**కోల్ :** రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో హ్యాపీ సండే సందడి నెలకొంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆసనాలు.. ఆటలు పాటలతో ఆనందంగా గడిపారు. ఆరోగ్య కరమైన జీవనాన్ని ప్రోత్సహించడానికి ‘హ్యాపీ సండే’ కార్యక్రమం అవసరమని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత మార్చి నెలలో కూడా ఈ హ్యాపీ సండే కార్యక్రమాన్ని గోదావరి నది లో చెత్త ఏరి వేసిన తరువాత క్రీడా పోటీలు నిర్వహించి ఘనంగా చేపట్టినట్లు చెప్పారు. డిజిటల్ స్క్రీన్స్ కు అలవాటు పడి శారీరక , మానసిక సామర్థ్యాన్ని పెంచే యోగా, క్రీడలలో ప్రజలు భాగస్వాములు కాకపోవడం వల్ల రోగాల బారిన పడి హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ డబ్బులు ఖర్చు పెట్టు కోవాల్సిన దుస్థితి అలాగే అనేక ఇబ్బందులు పడే పరిస్థితి కూడా తలెత్తుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో మెట్రో నగరాలకు మాత్రమే పరిమితమైన ఈ కార్యక్రమాన్ని స్థానికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆరోగ్యం పై ఇప్పటికే కొంత మేర స్పృహ వచ్చిశీదని నగరంలోని మైదానాలలో చాలా మంది కనిపిస్తున్నారని అన్నారు. ఇది శుభ పరిమాణమని అన్నారు. రామగుండం నగరాన్ని ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దే ఎం ఎల్ ఎ ప్రయత్నం లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ , నగర పాలక సంస్థ టీపీఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , సీనియర్ అసిస్టెంట్ శ్రీ పాల్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా టి ఎం సి మౌనిక , యోగా గురు గణేష్, వ్యాయమ ఉపాధ్యాయులు శోభారాణి, తిరుపతి,దావీద్ సీవోలు, ఆర్‌పీలు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో భాగంగా యోగాతో పాటు కబడ్డీ, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. పోటీలో విజేతలకు మెమెంటో, బహుమతుల ప్రదానం చేశారు.

# సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన జండా ఆవిష్కరించిన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత

**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 7 తెలుగు జ్యోతి స్టాఫ్ రిపోర్టర్.** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా పండుగ కార్యక్రమాన్ని సంగారెడ్డి పట్టణంలో అట్టహాస సంఘాన్ని నిర్వహించడం జరిగింది. తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట కవిత పటాన్చెరు నియోజకవర్గంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో పోతిరెడ్డి పల్లె చౌరస్తా ఎక్స్ రోడ్ నుంచి కలెక్టరేట్ ముందు ఉన్న తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు, సంగారెడ్డి పట్టణంలో జండా ఆవిష్కరణ అనంతరం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ, కల్వకుంట్ల కవిత తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గానికి ఒక చరిత్ర ఉన్నది , పూర్వ ఉమ్మడి మెదక్ జిల్లాకు ఒక చరిత్ర కలిగింది. ఇలాంటి చరిత్ర కలిగిన ప్రాంతంలో పుట్టిన వారంతా అదృష్టవంతులేని కల్వకుంట్ల కవిత తెలియజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలు చేస్తున్నారన్నారు, వీరి మ్యాచ్ మిక్సింగ్ రాజకీయాల వల్ల కార్యకర్తలంతా అయోమయంలో పడుతున్నారు అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తుంది, ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్య, ఉచిత వైద్యం, అమలు పరస్తామన్నారు. పిల్లలకు ఏమి అవసరం అన్నది తల్లికి తెలుస్తది కాబట్టి నేను మీ ఆడబిడ్డగా మీ ముందుకు వచ్చాను నన్ను ఆశీర్వదించి తెలంగాణ రాష్ట్ర సేన పార్టీని అధికారంలోకి తీసుకురండి ఇచ్చిన మాట ప్రకారం చెప్పినవన్నీ హామీలు అమలుపరచి నెరవేరుస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో , ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ,తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన వారికి అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు కవులకు, కళాకారులకు మేధావులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ అధికారంలోకి వస్తుంది వచ్చాక తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ,తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తామన్నారు. సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ బిజెపి , బి ఆర్ ఎస్, పార్టీల నాయకులు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారన్నారు. వారి అనుచరులకు, బంధువులకు, వారి వారి సామాజిక వర్గాల వారికి, పెద్దపేట వేస్తున్నారు అని తెలియజేశారు. పనులు, పదవులు ఇస్తున్నారు అన్నారు,డబ్బులున్న నాయకులకు, ఒక సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తున్నారు అన్నారు. పార్టీల కోసం పనిచేసే సీనియర్ నాయకులను కార్యకర్తలు పక్కన పెడుతున్నారన్నారు. సామాజిక సమతుల్యత పాటించడం లేదు. నేను అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం చేస్తాను అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు డప్పు జప్పులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బాలయ్య మాజీ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, దయాకర్ రెడ్డి తెలంగాణ రక్షణ సేన నాయకులు, కే శ్రీనివాస్ రెడ్డి సంగారెడ్డి నియోజకవర్గ నాయకులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.




## బొగ్గు నిల్వలను చూసేందుకు వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావు.. అడ్డుకున్న పోలీసులు



పెద్దపల్లి : సింగరేణి సంస్థ రామగుండం డివిజన్-1 సీఎస్పీలో ఉన్న బొగ్గు నిల్వలను చూసేందుకు వచ్చిన మాజీ మంత్రి హరీష్ రావును పోలీసులు అడ్డుకున్నారు. సింగరేణిలో భారీగా బొగ్గు మాయం అయ్యిందనే అంశంపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలకు బలం చేకూరే విధంగా ఆదివారం సాయంత్రం సి ఎస్ పీ కి వచ్చిన మాజీ మంత్రి హరీష్ రావు ను బొగ్గు నిల్వలను చూడకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆయన తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. గోదావరిఖనిలో జరుగుతున్న సింగరేణి పరిరక్షణ సదస్సులో పాల్గొనడానికి వచ్చిన హరీష్ రావు బొగ్గు నిల్వలను చూసేందుకు వచ్చిన క్రమంలో పోలీసులు అక్కడికి వెళ్లకుండా భారీ బందోబస్తుతో అడ్డుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సింగరేణి ఆర్ జీవన్ లో సంస్థ చెప్పిన లెక్కల ప్రకారం 5 లక్షల టన్నుల బొగ్గు నిలువలు ఉండాల్సి ఉండగా 50వేలు కూడా లేదని తనకు సమాచారం ఉందని ఆయన పేర్కొన్నారు. అబద్ధాలను కప్పిపుచ్చుకోవడానికి పోలీసులు చూడకుండా అడ్డుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్‌లో సైబర్ మోసం.. రూ.95 వేలు పోగొట్టుకున్న యువకుడు

**నస్రుల్లాబాద్ :** సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి బీర్కూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడు రూ.95వేలు పోగొట్టుకున్నాడు. బీర్కూర్ గ్రామానికి చెందిన మజార్ అనే యువకుడు బీర్కూర్ లో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. మే నెల 2న వాట్సాప్ గ్రూపులో ఆర్టీవో చలాన్ లింక్ వచ్చింది. యువకుడు ఆ లింక్ ని ఓపెన్ చేసి లింక్ అడిగిన వివరాలను నమోదు చేశాడు. జూన్ 3న తన ఖాతాలో రూ. లక్ష నగదును జమ చేశాడు. జూన్ 6న సాయంత్రం యువకుడి ఖాతాలో నుండి ఆరు దఫాలుగా మొత్తం రూ.95 వేల నగదును సైబర్ నేరగాళ్లు కాజేశారు. నగదు పోయిన వివరాలు మెసేజ్ రావడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. బీర్కూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి, 1930కు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

### బూత్ కమిటీ సమావేశం దిగ్విజయం.

### బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి





**తెలుగుజ్యోతి నాగారం,జూన్ 7:**

పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాగారం డివిజన్ పరిధిలో ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ హాల్లో డివిజన్ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ బూత్ కమిటీ సమావేశాన్నికి మల్కాజిగిరి,మేడ్చల్ ఇంచార్జ్ లు రాగిడి లక్ష్మారెడ్డి,చామకూర మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని, పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు.పార్టీ కొరకు క్రమశిక్షణతో పని చేస్తూ సభ్యత్వ నమోదును అత్యధికంగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్, నాగారం మాజీ కౌన్సిలర్లు,మాజీ వార్డు సభ్యులు,డివిజన్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు,పలు గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఉపసర్పంచులు, ఉద్యమకారులు,మాజీ కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు గూడూరు ఆంజనేయులు గౌడ్, అన్నంరాజు శ్రీనివాస్, జగన్మోహన్ రెడ్డి,కొమి రెల్లి సుధాకర్ రెడ్డి, గూడూరు మహేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, కార్యకర్తలు,పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పెద్ద పాల్గొన్నారు.

## బిజినెస్

### దిగివస్తున్న బంగారం ధర..
### వరుసగా మూడో రోజూ తగ్గుముఖం..!



దేశంలో బంగారం ధరలు వరుసగా మూడో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలకు తోడు దేశీయంగా డిమాండ్ మందగించడంతో పసిడి ధరలు దిగివస్తున్నాయి. జూన్ 7 నాటి ట్రేడింగ్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు సుమారు రూ.300 తగ్గి.. రూ.1,52,730 వద్దకు చేరింది. అదేవిధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.1,40,000 వద్ద కొనసాగుతోంది. నగరంలో కిలో వెండి ధర రూ.2.7 లక్షలుగా నమోదైంది. విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశంలోని ఇతర ప్రధాన నగరాల విషయానికి వస్తే.. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ.1,54,910గా ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,000గా ఉంది. ముంబైలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,52,730 వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,40,000 వద్ద కొనసాగుతోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,55,910గా ఉంది. 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,40,150 వద్ద కొనసాగుతోంది. శనివారం భారత మార్కెట్లో మేలిమి బంగారం సగటు ధర రికార్డు స్థాయిలో రూ.3,000 మేర తగ్గగా.. వెండి ధరలోనూ రూ.10 వేల మేర తగ్గుదల నమోదైంది.

### కస్టమర్ల కోసం టీవీఎస్ కొత్త కాన్సెప్ట్!



భారతదేశంలోని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ అయిన టీవీఎస్ మోటార్ కంపెనీ 'టీవీఎస్ ప్యాడాక్' అనే కొత్త ప్రీమియం రిటైల్ నెట్‌వర్క్‌ను ప్రారంభించింది. ప్రీమియం మోటార్‌సైకిల్ విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కంపెనీ దీనిని స్టార్ట్ చేసింది. టీవీఎస్ ప్యాడాక్ ద్వారా వినియోగదారులు సాధారణ షోరూమ్ కంటే మంచి ఎక్స్‌పీరియన్స్ పొందవచ్చు. ఈ ప్రీమియం అవుట్‌లెట్లను లండన్‌కు చెందిన చెక్‌ల్యాండ్ కిండ్లీసైడ్స్ సంస్థ రూపొందించింది. ఇందులో కొత్త ప్రీమియం బైకుల ప్రదర్శన ఉంటుంది. అంతే కాకుండా.. వినియోగదారులకు ప్రత్యేక సలహాలు ఇచ్చే కన్సల్టేషన్ జోన్లు, బ్రాండ్‌కు సంబంధించిన మెర్చండైజ్ వస్తువులు, సర్వీస్ సదుపాయాలు అన్నీ అందుబాటులో ఉంటాయి. అయితే.. తొలి టీవీఎస్ ప్యాడాక్ అవుట్‌లెట్లు 2027 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో ప్రారంభమవుతాయని కంపెనీ వెల్లడించింది. ఆ తరువాత దశలవారీగా వీటిని దేశం మొత్తం విస్తరించే అవకాశం ఉంది.

# కొత్త కారు కొనాలనే వారికి గుడ్‌న్యూస్..
# భారీ డిస్కౌంట్లు ప్రకటించిన కంపెనీలు!

**న్యూఢిల్లీ :** కొత్త కార్లను కొనుగోలు చేయాలనుకుంటున్నారా అయితే ఇది మీకు శుభవార్త. దేశీయ ఆటోమొబైల్ దిగ్గజ సంస్థలు ఒకేసారి భారీగా రాయితీని ఇస్తున్నట్టు ప్రకటించాయి. మారుతి సుజుకీ, హ్యుందాయ్, టాటా మోటర్స్‌లు ఏకంగా తమ మాడళ్లపై రూ.2.15 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నట్టు వెల్లడించాయి. ఈ ఆఫర్లు ప్రస్తుత నెలకు మాత్రమే వర్తించనున్నాయని, వీటిని నగదు డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ బోనస్, స్క్రాపింగ్ ఇన్సెంటివ్స్, లాయల్టీ రివార్డ్, కార్పొరేట్ ప్రయోజనాలు కలుపుకొని ఎంపిక చేసిన మాడళ్లపై రూ.2 లక్షల వరకు ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపాయి.



**హ్యుందాయ్..**

హ్యుందాయ్ మోటర్స్ ఎంపిక చేసిన మాడళ్లపై లక్ష రూపాయల వరకు డిస్కౌంట్‌ను ఇస్తున్నది. క్రెటా ఎస్‌యూవీని కొనుగోలు చేసిన వారికి లక్ష రూపాయల వరకు డిస్కౌంట్ ఇస్తున్న సంస్థ..వెర్నాపై రూ.95 వేలు, అప్‌డేటెడ్ మాడల్‌పై రూ.55 వేలు, క్రెటా ఎలక్ట్రిక్ మాడల్‌పై రూ.85 వేల వరకు ప్రయోజనాలు పొందవచ్చునని ఆటోకార్ ఇండియా తాజాగా వెల్లడించింది. వీటితోపాటు గ్రాండ్ ఐ10 నియోస్‌పై రూ.78 వేలు, అల్కాజర్‌పై రూ.75 వేలు, ఐ20, ఐ20 ఎన్ లైన్ మాడల్‌పై రూ.63 వేలు, ఎక్సటర్‌పై రూ.43 వేల డిస్కౌంట్, ఔరా మాడల్‌పై రూ.25 వేలు, వెన్యూపై రూ.5 ప్రయోజనాలు కల్పిస్తున్నది.

**టాటా మోటర్స్...**

పలు ప్యాసింజర్ వాహనాలపై రూ.55 వేల వరకు రాయితీ ఇస్తున్నట్టు టాటా మోటర్స్ ప్రకటించింది. ఈ ఆఫర్లు 2026లో విడుదలైన ఎస్‌యూవీలు, పంచ్, టియాగో మాడళ్లు ఉన్నాయి. వీటిలో నెక్సాన్‌పై రూ.55 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్న సంస్థ..కర్వ్‌పై రూ.55 వేలు, హారియర్, సఫారీ ఎస్‌యూవీపై రూ.45 వేల వరకు, అల్ట్రోజ్ రూ.40 వేల వరకు, టియాగోపై రూ.35 వేల వరకు డిస్కౌంట్ ఇస్తున్నది.

**మారుతి కార్లపై**

మారుతి సుజుకీ కూడా రాయితీలను ప్రకటించింది. ఇన్విక్టో ఎంపీవీ పై రూ.2.15 లక్షల వరకు రాయితీ ఇస్తున్నట్టు తాజాగా ప్రకటించింది. దీంతోపాటు గ్రాండ్ విటారాపై రూ.1.35 లక్షల వరకు, ఇగ్నిస్‌పై రూ.45 వేలు, బాలెనోపై రూ.40 వేలు, ఎక్స్ఎల్ఆర్‌పై రూ.45 వేలు, జిమ్నీపై రూ.45 వేలు, ఫ్రాంక్స్‌పై రూ.25 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. వీటిలో ఎక్స్ఛేంజ్ బోనస్, లాయల్టీ రివార్డులు, కార్పొరేట్ డిస్కౌంట్లు ఇస్తున్నది.

# ఐటీ రిటర్నుల ఫైలింగ్‌కు వేళాయే..

ఆదాయ పన్ను (ఐటీ) రిటర్నుల ఫైలింగ్ సీజన్ ప్రారంభమైంది. ఉద్యోగులు, ఇండివిడ్యువల్స్.. ఐటీఆర్-1 (సహజ్) ద్వారా, ఆడిట్ అవసరం లేని వృత్తి నిపుణులు, చిన్న చిన్న వ్యాపారాలు ఉన్న వ్యక్తులు ఐటీఆర్-4 (సుగమ్) తో ఆదాయ పన్ను శాఖ 'ఈ ఫైలింగ్' పోర్టల్ ద్వారా తమ ఐటీ రిటర్నులు ఫైల్ చేయాలి. అసెస్‌మెంట్ ఇయర్ (ఏవై) 2026-27కి సంబంధించి పన్ను మినహాయింపు పరిమితులు, పాన్‌తో ముడిపడి ఉన్న లావాదేవీలు, ట్యాక్స్ డిడక్షన్లు, టీడీఎస్ పరిమితులు, పెనాల్టీల రూల్స్‌లో కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. తమ ఐటీ రిటర్నులు దాఖలు చేసే ముందే ఉద్యోగులు, వ్యాపారులు, సీనియర్ సిటిజన్లు, మదుపరులు ప్రధానంగా వచ్చిన మార్పులను అర్థం చేసుకోవాలి. లేకపోతే అనేక సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఈ కింది మార్పులను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పాత ట్యాక్స్ విధానంలో తమ ఐటీ రిటర్నులు ఫైల్ చేసే వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు (హెచ్‌యూఎఫ్), అసోసియేషన్ ఆఫ్ పర్సన్స్ (ఏఓపీలు), బాడీ ఆఫ్ ఇండివిడ్యువల్స్ (బీఓఐ)ల వార్షికాదాయంలో రూ.2.5 లక్షల వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది.

60 నుంచి 80 ఏళ్ల మధ్య వయసు ఉన్న రెసిడెంట్ సీనియర్ సిటిజన్లకు వారి వార్షికాదాయంలో రూ.3 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు లభిస్తుంది.

80 ఏళ్లు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్లకు వారి వార్షికాదాయంలో రూ.5 లక్షల వరకు పన్ను మినహాయింపు

అదే కొత్త పన్ను విధానంలో రిటర్నులు ఫైల్ చేస్తే సెక్షన్ 115 బీఏసీ కింద రూ.4 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది.




స్టాండర్డ్ డిడక్షన్

ఉద్యోగులు, పెన్షనర్లకు పాత పన్ను విధానంలో అయితే రూ.50,000 వరకు, కొత్త పన్ను విధానంలో రూ.75,000 వరకు స్టాండర్డ్ డిడక్షన్ లభిస్తుంది. ఉద్యోగులు కొత్త ట్యాక్స్ విధానానికి మారడాన్ని ప్రోత్సహించేందుకు ఆ విధానంలో స్టాండర్డ్ డిడక్షన్‌ను ఎక్కువగా అనుమతించారు.

సెక్షన్ 80సీ కింద ఈ కింది పెట్టుబడులు, చెల్లింపులకు చేసే రూ.1.5 లక్షల వరకు మినహాయింపు ఇస్తారు.

పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్ పెట్టుబడులు

ఎల్ఐసీ ప్రీమియం చెల్లింపులు

పిల్లల ట్యూషన్ ఫీజులు, గృహ రుణ అసలు చెల్లింపులు

'పాన్' ఎప్పుడు తప్పనిసరి?

బ్లాక్‌మనీకి చెక్ పెట్టేందుకు అధిక విలువ (హైవాల్యూ) కలిగిన లావాదేవీలకు 'పాన్' నంబర్ కోట్ చేయడాన్ని తప్పనిసరి చేశారు.

రూ.10 లక్షలకు మించిన ఆస్తుల అమ్మకాలు, కొనుగోళ్లు

రూ.50,000 పైబడిన హోటల్, రెస్టారెంట్ల బిల్లులు

రోజువారీ నగదు డిపాజిట్లు రూ.50,000 మించితే

రూ.2 లక్షలకు మించిన వస్తు, సేవల కొనుగోళ్లు

రూ.2 లక్షలకు మించిన విదేశీ ప్రయాణ ఖర్చులు

## స్పోర్ట్స్

# హ్యాట్రిక్‌తో చెలరేగిన షమీ..
# మరోసారి సెలెక్టర్లకు సవాల్

భారత క్రికెట్‌లో గత కొంతకాలంగా తీవ్ర అన్యాయానికి గురవుతున్న ఆటగాడు ఎవరైనా ఉన్నారా అంటే, అది మహ్మద్ షమీయే అని చెప్పాలి. ఎందుకంటే ఇతగాడు ఫార్మాట్లకతీతంగా ఎంత అద్భుతంగా రాణించినా, జాతీయ జట్టులోకి తిరిగి రాలేకపోతున్నాడు. హర్షిత్ రాణా లాంటి బౌలర్ ఏమీ సాధించకపోయినా, ప్రతిసారి జట్టులో దర్శనమిస్తున్న వేల, షమీకి జరుగుతున్న అన్యాయంపై కొందరు తీవ్రస్థాయిలో గళమెత్తుతున్నారు. హర్షిత్‌కు ఉన్న అర్హతలేంటి, షమీకి లేనివేంటి అని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై బీసీసీఐని, సెలెక్టర్లను, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను నిలదీస్తున్నారు. తాజాగా ఐర్లాండ్, ఇంగ్లండ్ టీ20 సిరీస్‌లతో పాటు ఆసియా క్రీడలకు భారత జట్టును ప్రకటించగా.. షమీకి మరోసారి మొండిచెయ్యే ఎదురైంది. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026లో అద్భుత ప్రదర్శనలు



చేసినా, సెలెక్టర్లు షమీని పరిగణలోకి తీసుకోలేదు. తాను లేని భారత జట్లను ప్రకటించిన గంటల వ్యవధిలోనే షమీ హ్యాట్రిక్ వికెట్లు తీసి సెలెక్టర్లకు సవాల్ విసిరాడు. బెంగాల్ టీ20 లీగ్ 2026లో భాగంగా నిన్న జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్‌ను సాధించాడు. ఈ టోర్నీలో సిలిగురి స్ట్రయికర్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న షమీ.. రార్ టైగర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో వరుస మూడు బంతుల్లో మూడు వికెట్లు తీశాడు. మొదటగా తన ఐపీఎల్ సహచరుడు షాబాజ్ అహ్మద్‌ను ఔట్ చేసిన షమీ.. ఆ తర్వాతి రెండు బంతుల్లో రోహిత్ కుమార్, దీపాంజన్ ముఖర్జీ వికెట్లు పడగొట్టాడు. మొత్తంగా నాలుగు ఓవర్లలో 27 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీశాడు. షమీ (4/27)తో పాటు కరణ్ లాల్ (3/36) అద్భుత బౌలింగ్ చేయడంతో రార్ టైగర్స్‌పై సిలిగురి స్ట్రయికర్స్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన స్ట్రయికర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేయగా.. ఛేదనలో షమీ, కరణ్ లాల్ ధాటికి తడబడిన రార్ టైగర్స్ 9 వికెట్లు కోల్పోయి 184 పరుగులకే పరిమితమైంది.

# సూర్యకుమార్ యాదవ్ రిటైర్మెంట్!?

భారత క్రికెట్‌లో కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ ప్రస్థానం ముగిసింది. టీమిండియా టీ20 కెప్టెన్సీ బాధ్యతల నుంచి సూర్యకుమార్‌ను బీసీసీఐ సెలక్షన్ కమిటీ తప్పించింది. అతడి స్థానంలో మరో ముంబై ఆటగాడు శ్రేయస్ అయ్యర్‌ను కొత్త కెప్టెన్‌గా నియమించారు. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు ఆసియా క్రీడలకు ప్రకటించిన భారత జట్లలో సూర్యకుమార్‌కు కనీసం ఆటగాడిగా కూడా చోటు దక్కించుకోలేకపోయాడు. పేలవ ఫామ్ కారణంగానే సెలక్టర్లు ఈ సంచలన నిర్ణయం తీసుకున్నారు. భారత్‌కు ఆసియాకప్, టీ20 ప్రపంచకప్‌ను అందించినప్పటికి అతడి ఫామ్ మాత్రం దారుణంగా పడిపోయింది. ఐపీఎల్-2026లోనూ సూర్య రాణించలేకపోయాడు. ముంబై ఇండియన్స్ తరఫున ఆడిన సూర్యకుమార్ 13 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 270 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ కారణాలతో అతడిని జట్టు నుంచి తప్పించారు.

**సూర్య రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా?**

అయితే సూర్యకుమార్‌పై వేటు పడిన కొద్దిసేపటికే అతడికి సంబంధించి ఒక పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. "భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో దక్కిన గొప్ప గౌరవం. విమర్శలు, ఆన్‌లైన్ ట్రోలింగ్ వల్ల తీవ్ర నిరాశకు గురయ్యాను. అందుకే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నాను" అంటూ సూర్యకుమార్ పేరుతో ఉన్న ఒక ఎక్స్ (ట్విట్టర్) ఖాతా స్క్రీన్‌షాట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. అయితే అది ఫేక్ పోస్ట్ అని తేలింది. ఏబఅతీమ్రుశ్రీబింఎఎం అనే ఒక ఫేక్ అకౌంట్ నుంచి ఎవరో ఆకతాయి చేసిన పోస్ట్ అది. అంతే తప్ప స్కై నుంచి కానీ బీసీసీఐ నుంచి కానీ అతడి రిటైర్మెంట్‌కు



సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. సూర్య ప్రస్తుతం ముంబై టీ20 లీగ్‌లో ఆడుతున్నాడు.

## తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన టీమిండియా



**హైదరాబాద్ :** న్యూ చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో(ంవర్ ఋఫ్ఎష్ట్ర) శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ సాధించిన శతకాలతో టీమిండియా భారీ స్కోర్ చేసింది. భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 564 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. శుభ్‌మన్ గిల్ (177 బంతుల్లో 126, 15ఫోర్లు, 1సిక్స్), కేఎల్ రాహుల్(100), సెంచరీలు సాధించగామూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన సాయి సుదర్శన్ (81), రిషబ్ పంత్ (81), వాషింగ్టన్ సుందర్(52) అర్ధ శతకాలతో ఆకట్టుకున్నారు.హైదరాబాద్ వార్తలు అఫ్గానిస్థాన్ బౌలర్లలో సలీమ్ సాఫి 6 వికెట్లతో చెలరేగాడు. రెహమాన్ షరీఫీ, హష్మతుల్లా షాహిదీ తలొక వికెట్ పడగొట్టారు. కాగా, బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై లభించిన అవకాశాన్ని యశస్వి జైస్వాల్సద్వినియోగం చేసుకోలేకపోయాడు.సఫీ బౌలింగ్‌లో (24) పరుగులకే వెనుదిరిగాడు.



# చిరంజీవి-బాబీ మూవీలో కన్నడ బ్యూటీ రచితా రామ్!

మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మెగా158' సినిమా గురించి ఒక ఆసక్తికరమైన కాస్టింగ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్ర కోసం మొదట మలయాళ బ్యూటీ హనీ రోజ్‌ను అనుకున్నారు. అయితే డేట్స్ సర్దుబాటు కాకపోవడం వల్ల ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుని, అడ్వాన్స్ కూడా వెనక్కి ఇచ్చేసిందని ఇండస్ట్రీ టాక్. ఇప్పుడు ఆ కీలక పాత్ర కోసం కన్నడ స్టార్ హీరోయిన్ రచితా రామ్‌ను మేకర్స్ ఫైనల్ చేసినట్లు తెలుస్తుంది. గతంలో 'సూపర్ మచ్చి' చిత్రంలో నటించిన రచితకు తెలుగులో ఇది రెండో సినిమా. కూలీ సినిమాతో రచితకు మంచి గుర్తింపు రాగా.. ఈ సినిమా మరింత ప్లస్ కాబోతుందని సమాచారం. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, బాబీ కొల్లి కాంబోలో వస్తున్న ఈ చిత్రంలో చిరు కూతురిగా మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్ నటిస్తుండగా, ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ తమిళనాడులోని పొల్లాచ్చి పరిసర ప్రాంతాలలో శరవేగంగా జరుగుతోంది



# త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిందా?.. నెట్టింట వైరల్‌గా మారిన 'మంగళసూత్రం' ఫొటో!

సౌత్ స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ పెళ్లిపై సోషల్ మీడియాలో మరోసారి ఒక ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఆమె మెడలోని ఒక లాకెట్ ఇప్పుడు నెట్టింట తీవ్ర దుమారం రేపుతోంది. ఒక ఫొటోలో త్రిష ధరించిన పెండెంట్‌ను నిశితంగా గమనించిన నెటిజన్లు, అది వంద శాతం కేరళ క్రైస్తవ సంప్రదాయ పద్ధతిలో ఉండే 'మిన్ను' (మంగళసూత్రం) అని వాదిస్తున్నారు. దీంతో ఇంటర్నెట్‌లో ఒక్కసారిగా ఊహాగానాలు ఊపందుకున్నాయి. అసలు త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిపోయిందా? పెళ్లికూతురు ఇక్కడే ఉంది కానీ పెళ్లికొడుకు ఎక్కడ? అంటూ అభిమానులు, నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అయితే, ఇది కేవలం ఏదైనా సినిమా షూటింగ్‌కు సంబంధించిన లుక్ అయ్యుండవచ్చని, లేదా సాధారణ జ్యువెలరీ డిజైన్ అయ్యుండవచ్చని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. గతంలో కూడా త్రిష పెళ్లిపై అనేక రూమర్స్ రాగా, ఆమె వాటిని కొట్టిపారేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి ఈ వైరల్ పిక్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అయితే దీనిపై త్రిష టీమ్ ఇప్పటివరకు స్పందించలేదు.

# షూటింగ్‌లో కో-స్టార్ వేధింపులు.. 'నాకు ముద్దు పెడుతూనే ఉన్నాడంటూ' బాలీవుడ్ నటి ఆవేదన



బాలీవుడ్, మరాఠీ చిత్ర పరిశ్రమలలో గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రియా బాపట్ తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న ఒక చేదు అనుభవాన్ని తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా షూటింగ్ సమయంలో ఒక పాట చిత్రీకరణలో సహ నటుడు తనకు నచ్చకపోయినా పదే పదే ముద్దు పెట్టుకున్నాడని, ఆ సమయంలో తాను తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని ఆమె వెల్లడించారు. కథా చర్చల సమయం నుంచే తాను ఆ ముద్దు సీన్ అవసరమా అని దర్శకుడిని ప్రశ్నించానని, అయితే షూటింగ్ స్పాట్‌లో మాత్రం సదరు నటుడు స్క్రిప్ట్‌లో లేని విధంగా, ఇంప్రూవైజేషన్ పేరుతో హద్దులు దాటి ప్రవర్తించాడని ప్రియా బాపట్ పేర్కొన్నారు. ఆ సమయంలో ఏం చేయాలో తోచక, తన గొంతు ఎలా వినిపించాలో తెలియక ఎంతో నిస్సహాయంగా ఉండిపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇబ్బందికరమైన వాతావరణం కేవలం షూటింగ్‌తోనే ముగిసిపోలేదని, తామిద్దరూ ఒకే హోటల్‌లో బస చేసినప్పుడు, తాను ఎన్నిసార్లు నిరాకరించినా ఆ నటుడు బ్రేక్‌ఫాస్ట్ లేదా డిన్నర్‌కు రమ్మంటూ పదే పదే వేధించాడని ప్రియ తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర ఆందోళనకు గురైన తాను ప్రతిరోజూ రాత్రి తన భర్త ఉమేష్ కామత్‌కు ఫోన్ చేసి ఏడ్చేదాన్నని, దాంతో ఆందోళన చెందిన ఆయన వెంటనే ముంబై నుండి భోపాల్ షూటింగ్ స్పాట్‌కు వచ్చి మూడు రోజుల పాటు తనతోనే ఉన్నారని ఆమె గుర్తు చేసుకున్నారు. 'మున్నాభాయ్ వీదీదీూ' చిత్రంతో పాటు 'సిటీ ఆఫ్ డ్రీమ్స్' వెబ్ సిరీస్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రియా బాపట్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి

# 'బిగ్‌బాస్' ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్.. 10వ సీజన్ వచ్చేస్తోంది




'బిగ్‌బాస్' అభిమానులకు గుడ్ న్యూస్. బిగ్‌బాస్ 10వ సీజన్ రాబోతుంది. ఇప్పటికే 9 సీజన్లను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఈ బిగ్ రియాల్టీ షో.. త్వరలోనే 10వ సీజన్‌తో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతోంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఓ స్పెషల్ వీడియోని విడుదల చేశారు నిర్వాహకులు. 10వ సీజన్‌కు కూడా కింగ్ నాగార్జుననే హోస్ట్‌గా వ్యవహరించబోతున్నాడు. 'బిగ్‌బాస్.. ఎన్నో యుద్ధాలు గెలుచుకున్న రాజ్యం మాత్రమే కాదు, ఎంతోమంది హృదయాలు గెలుచుకున్న మహా సామ్రాజ్యం'అంటూ నాగార్జున చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్‌తో స్పెషల్ వీడియో ప్రారంభం అవుతుంది. బిగ్‌బాస్‌పై రూపొందించిన ఓ ప్రత్యేక పాటతో వీడియో ఆద్యంతం అలరించేలా సాగుతుంది. చెదరని ప్రస్థానం..తరగని అభిమానం బిగ్‌బాస్ సొంతం. ఈ ప్రస్థానం ఇంకో కొత్త చాప్టర్‌కి సాక్ష్యం కాబోతుంది. ఈ సారి మీరు చూడబోయేది బిగ్‌బాస్ దశావతారం' అంటూ సీజన్ 10పై ఆసక్తిని పెంచేశాడు నాగార్జున. ఇక ప్రతి సీజన్ ఏదో ఒక క్యాప్షన్‌తో వచ్చే బిగ్‌బాస్.. ఈ సారి కూడా 'ఆటలో సవాలు కాదు.. ఆటే సవాలు' అనే క్యాప్షన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే షో ఎప్పుడు ప్రారంభం అవుతుంది? కంటెస్టెంట్స్ ఎవరనే విషయాలను మాత్రం ప్రకటించలేదు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223